GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 313 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 21.05.2025 | పేజీలు : 3

## రాజ్‌భవన్‌లో చోరీ

### 4 హార్డ్ డిస్కులు మాయం




**టిమీడియా, మే 20, హైదరాబాద్:**
అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే రాజ్‌భవన్?లో చోరీ జరిగింది. ఈ ఘటన ఆలస్యంగా బయటపడింది. సుధర్మ భవన్?లోని 4 హార్డ్ డిస్కులు కనిపించకపోవడంతో రాజ్‌భవన్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 13న చోరీ జరగ్గా, పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.గతంలో హార్డ్‌వేర్ విభాగంలో పొరుగు సేవల సిబ్బందిగా పని చేసిన శ్రీనివాస్ అనే వ్యక్తి హార్డ్ డిస్కులు ఎత్తుకుపోయినట్టు బయటపడటంతో అతడిని 14వ తేదీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. హార్డ్ డిస్క్?ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో నిందితుడు శ్రీనివాస్?పై ఫొటోల మార్ఫింగ్‌కు సంబంధించి కేసు నమోదు కాగా, అతను ఈ కేసులో జైలుకు కూడా వెళ్లి వచ్చినట్టు సమాచారం.

## భూ కేటాయింపులకు కేబినెట్

# గ్రీన్ సిగ్నల్



## ఏపీఐఐసీకిఉచితంగా 615 ఎకరాలు

## అదానీ పవర్ కు హైడ్రోపవర్ ప్రాజెక్టుకు భూములు


**టీ మీడియా, మే 20,అమరావతి బ్యూరో :**
ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు అంశాలపై చర్చించారు. సచివాలయంలో మొదటి బ్లాక్?లో జరిగిన సమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చ జరిగింది. నెల్లూరు జిల్లా ముత్తుకూరులో ఏపీఐఐసీకి ఉచితంగా 615 ఎకరాల భూ కేటాయింపునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం ఏపీఐఐసీకి భూ కేటాయింపు చేసే ప్రతిపాదనకు మంత్రి వర్గం అమోదం తెలిపింది.జిల్లా తాడిమర్రి 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రోపవర్ ప్రాజెక్టుకు, కడప జిల్లాలోని కొండాపురంలో 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ఏర్పాటుకు భూ కేటాయింపునకు నిర్ణయం తీసుకున్నారు. ఎకరా 5 లక్షల రూపాయల చొప్పున భూ కేటాయింపునకు నిర్ణయించారు. 2260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామక నిర్ణయానికి ర్యాటిఫై చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్?లోని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏపీకి తరలించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

ఏపీలోని విద్యార్థులకు కోచింగ్ ఇచ్చేందుకు స్టడీసెంటర్ల ఏర్పాటుకు అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీకీ అనుమతి ఇచ్చారు. అమరావతిలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా లీగల్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపారు. ఎండీయూ వాహనాలను రద్దు చేసి రేషన్ దుకాణాల ద్వారా బియ్యం ఇతర సరుకులు ఇచ్చే ప్రతిపాదనకు కేబినెట్?లో చర్చించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద సిటీసైడ్ డెవలప్మెంట్ కోసం 500 ఎకరాలు కేటాయించేలా జీఓఎం చేసిన సిఫార్సుకు కేబినెట్ అమోదం తెలిపింది. ఏపీ లెదర్ ఫుట్ వేర్ పాలసీ 4.0కి కేబినెట్ ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదించిన 11 సంస్థలకు సంబంధించిన పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం లభించింది. 30 వేల కోట్ల వరకూ పెట్టుబడులు, 35 వేల ఉద్యోగాల కల్పనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింరైతుల సమస్యలపై సుదీర్ఘ చర్చ %ఎ% ఏపీ కేబినెట్‌లో రైతుల సమస్యలపై సుదీర్ఘ చర్చజరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం పడిందని మంత్రివర్గం అభిప్రాయపడింది. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు అధికారులు వెల్లడించారు.రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ నిర్ణయించింది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షణ చేయనుంది. కేబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై చర్చ జరిగింది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి ప్రకటించారు.

## కేసీఆర్‌కు కాళేశ్వరం విచారణ కమిషన్ నోటీసులు

### హరీశ్‌రావు, ఈటలలకు కూడా

**టిమీడియా, మే 20, హైదరాబాద్ :**
బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం విచారణ కమిషన్ నోటీసులు జారీ చేశారు. కేసీఆర్‌తో పాటు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. కేసీఆర్ హయాంలో నీటిపారుదలశాఖ మంత్రిగా హరీశ్‌రావు పని చేశారు. కేసీఆర్ హయాంలో ఆర్థికశాఖ మంత్రిగా ఈటల రాజేందర్ పని చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట హాజరుకావాలని సమన్లు జారీ చేశారు. వీరు



హాజరయ్యేందుకు 15 రోజులు గడువును జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చింది.జూన్ 5న విచారణకు కేసీఆర్ రావాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసుల్లో పేర్కొంది. అలాగే జూన్ 6న ఎమ్మెల్యే హరీశ్‌రావు, జూన్ 9న ఎంపీ ఈటల రాజేందర్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ ముగ్గురు కమిషన్ కార్యాలయంలో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ప్రాజెక్టు, ఆనకట్టల నిర్మాణంపై అప్పటి ప్రభుత్వ పెద్దలను సైతం కమిషన్ విచారించనుంది.సీఎంగా, కొంతకాలం ఇరిగేషన్ మంత్రిగా ఉన్న కేసీఆర్, కొంతకాలం ఇరిగేషన్, ఆర్థిక మంత్రిగా ఉన్న హరీశ్‌రావు, కొంతకాలం ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్ పని చేశారు. ఎంపీ ఈటల రాజేందర్ అనంతరం పరిణామాల దృష్ట్యా బీజేపీలో చేరిన కూడా కమిషన్ విచారణకు పిలిచింది. సహజ న్యాయసూత్రం ప్రకారం ముగ్గురి వాదనలను వినాలని కమిషన్ నిర్ణయించింది. ముగ్గురి వాగ్మూలాలను పీసీ ఘోష్ కమిషన్ రికార్డ్ చేసుకోనుంది.

### 2024 మార్చి నుంచి 3 బ్యారేజీలపై విచారణ

మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పాటైన ఈ కమిషన్ నిర్మాణం, డిజైన్, నిర్వహణ, పే అండ్ ఎకౌంట్స్, క్వాలిటీ కంట్రోల్, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నీటిపారుదల, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇలా ఎందరినో విచారించింది. ఇప్పుడు తాజాగా కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు నోటీసులు పంపింది. వారు విచారణకు వస్తారేమో ఆ తేదీ వరకు ఆగాల్సిందే.కొండ పోచమ్మ సాగర్ రిజర్వాయర్‌పై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ : అలాగే కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగమైన కొండ పోచమ్మసాగర్ రిజర్వాయర్ నిర్మాణంలో అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఫిర్యాదుపై విజిలెన్స్ అండ్ ఎన్‌పోర్స్‌మెంట్ విచారణ ప్రక్రియను ప్రారంభించింది. విచారణలో భాగంగా ఈనెల 26 నుంచి వచ్చే నెల నాలుగో తేదీ వరకు విచారణకు రావాలని ఏకంగా 63 మంది ఇంజినీర్లను పిలిచింది. ఈ విచారణ ఎనిమిది రోజుల పాటు జరగనుండగా, రిజర్వాయర్ నిర్మాణ సమయంలో పని చేసిన ఏఈఈలు మొదలుకొని ఇంజినీర్ ఇన్ చీఫ్‌ల వరకు హాజరు కావాల్సి ఉంది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రామచంద్రాపురం యూనిట్ ఎస్పీ, నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్‌కు రెండు రోజుల క్రితం లేఖ రాశారు.

## 5 లక్షల మందికే యువ వికాసం

### జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ

### నెలకు రూ.2 వేల కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం

**టిమీడియా, మే 20, హైదరాబాద్ బ్యూరో :**
నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రాజీవ్? యువ వికాసం పథకం కింద మొదటి ఏడాది 5 లక్షల మందికి మంజూరు పత్రాలు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్? 2 తేదీన వీటిని పంపిణీ చేయాలని, 3 నెలల్లో నెలకు రూ.2 వేల కోట్ల చొప్పున ఖర్చు చేసి యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని భావిస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే జిల్లాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 25 నాటికి జిల్లా మంత్రుల అనుమతితో లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేసేందుకు సంక్షేమ శాఖలు నడుం బిగించాయి.ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16.20 లక్షల దరఖాస్తులు వచ్చాయి. లక్ష్యం మేరకు ఇందులో దాదాపు 5 లక్షల మంది యువతకు గరిష్ఠంగా రూ.4 లక్షల విలువైన యూనిట్లు మంజూరు చేయనున్నారు. యూనిట్ కేటగిరీల వారీగా వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం అంచనా వేసింది. రూ.లక్షలోపు రుణాల కోసం నిర్దేశించిన లక్ష్యం కన్నా దరఖాస్తులు తక్కువగా, రూ.1-2 లక్షలు, రూ.2-4 లక్షల యూనిట్ల కేటగిరీ రుణాలకు భారీగా దరఖాస్తులు వచ్చినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఉదాహరణకు ఎస్సీ కార్పొరేషన్ కింద రూ.2-4 లక్షల విలువైన యూనిట్లు 20 వేలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంటే, దాదాపు 3.24 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. అలాగే బీసీ కార్పొరేషన్ కింద 22 వేల యూనిట్ల కోసం 6.66 లక్షల మంది, ఈబీసీల్లో 8 వేల యూనిట్ల కోసం 32 వేల మంది దరఖాస్తు చేశారు. ఈ నేపథ్యంలో దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయి కమిటీలు పరిశీలన చేస్తున్నాయి .





#### కుటుంబంలో ఒక్కరికే అర్హత

దరఖాస్తుదారుల్లో అనర్హులను తొలగించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. ఒకసారి సంక్షేమ కార్పొరేషన్ పరిధిలో లబ్ధి పొందిన వారు ఐదేళ్లపాటు మరోసారి రుణం పొందేందుకు అనర్హులవుతారు. సంక్షేమ కార్పొరేషన్ల వద్ద ఉన్న డేటాబేస్‌తో దరఖాస్తులను పరిశీలించి అనర్హులను తొలగిస్తున్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతా వివరాలను ఆధార్ డేటాబేస్‌తో పరిశీలించి, సరైన ఖాతాలు ఇచ్చారా, లేదా పరిశీలిస్తున్నారు. మండలాలు, జిల్లాలు, మున్సిపాలిటీలు, నగరపాలికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీల జనాభా ఆధారంగా యూనిట్ల ఖరారుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కుటుంబానికి ఒక్కరికే స్వయం ఉపాధి పథకం మంజూరు చేయాలని ఇప్పటికే ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

## 11 ఏళ్లలో 151 విదేశీ పర్యటనలు

### ప్రధాని మోదీ పై ఖర్గే విమర్శలు



**టీ మీడియా, మే 20,ఢిల్లీ బ్యూరో:**
మోదీ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ అధ్యక్షుడు విమర్శలు- ప్రశ్నలు సంధించిన మల్లికార్జున్ ఖర్గే : భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. ఆయన తరచుగా చేస్తున్న అంతర్జాతీయ పర్యటనలపై మంగళవారం ప్రశ్నించారు. గత 11 ఏళ్లలో 72 దేశాల్లో మోదీ 151 విదేశీ పర్యటనలు చేసినప్పటికీ, ప్రపంచ వేదికపై భారత్ ఒంటరిగా ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపించారు. ప్రధాని పర్యటనలు దేశానికి అర్థవంతమైన ఫలితాలను ఇచ్చాయా అని ప్రశ్నించారు. దౌత్య విజయాల కంటే ఫోటో అవకాశాలపైనే మోదీ ఎక్కువగా దృష్టి సారించారని ఆరోపణలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు.గత 11 సంవత్సరాలుగా ప్రధాని మోదీ తరచుగా విదేశీ పర్యటనలు చేస్తున్నారు. కానీ మన భారతదేశం ఇప్పుడు ఒంటరిగా ఉంది! గత 11 సంవత్సరాల్లో ప్రధాన మంత్రి మోదీ 151 విదేశీ పర్యటనలు చేసి 72 దేశాలను సందర్శించారు. వీటిలో ఆయన

మిగతా 3లో..

## పచ్చదనం పెంచేందుకు రూ.4 కోట్లు

3లో..



## టూరిస్టులను ఆకర్షించేలా కార్యక్రమాలు

### -ప్రధాని మోదీ కీలక సమీక్ష

**టిమీడియా, మే 20, ఢిల్లీ బ్యూరో**
టూరిజం రంగాన్ని ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పహల్గామ్ దాడి తరువాత కశ్మీర్‌కు టూరిస్టుల సంఖ్య తగ్గడంలో ఈ వ్యవహారంపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. జమ్ముకశ్మీర్‌కు టూరిస్టులను ఆకర్షించేలా పలు కార్యక్రమాలను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ కీలక సమావేశం నిర్వహించారు.ప్రధాని మోదీ అధ్యక్షతన కీలక సమావేశం జరిగింది. పర్యాటక రంగంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు ప్రధాని మోదీ. ఈ సమావేశానికి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆపరేషన్ సింధూర్ , పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల కారణంగా టూరిజం రంగం పై తీవ్ర ప్రభావం పడింది. అంతర్జాతీయ టూరిస్టుల సంఖ్య తగ్గింది. కశ్మీర్‌కు కూడా వెళ్లడానికి టూరిస్టులు పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. దీంతో పర్యాటకులను ఆకర్షించడానికి తీసుకోవాల్సిన చర్యలపై మోదీ చర్చించారు.పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల కారణంగా జమ్ముకశ్మీర్‌లో పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం పడింది. కశ్మీర్‌లో టూరిస్టుల భద్రతపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కూడా ఇప్పటికే హెూటల్ యాజమానులతో సమావేశమయ్యారు. కశ్మీర్ ప్రభుత్వానికి కేంద్రం నుంచి అన్ని విధాలా సహకారం ఉంటుందని మోదీ తెలిపారు. జమ్ముకశ్మీర్‌లో పర్యటించడానికి వచ్చే ప్రతి పౌరుడికి రక్షణ కల్పిస్తామని కేంద్రం భరోసా ఇస్తోంది. దేశంలో టూరిజం ప్రాజెక్ట్‌ల పురోగతిపై కూడా అడిగి తెలుసుకున్నారు మోదీ. కేంద్ర టూరిజం శాఖ మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ , సహాయ శాఖ మంత్రి సురేశ్ గోపి , కేంద్ర టూరిజం శాఖ కార్యదర్శి విద్యావతి ఈ సమావేశానికి హాజరయ్యారు. భారత్‌ను అంతర్జాతీయ టూరిజం మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలపాలని అధికారులకు మోదీ సూచించారు. అధ్యాత్మిక టూరిజం, స్వదేశ్ దర్శన్ లాంటి కార్యక్రమాలపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని కోరారు. అధ్యాత్మిక క్షేత్రాల్లో భక్తులకు వసతుల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు. టూరిస్ట్ ప్లేస్‌లను మరింత అభివృద్ధి చేయాలన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తరువాత కశ్మీర్‌కు పర్యాటకులు తగ్గిన సంగతి వాస్తవమేనని కేంద్రం చెబుతోంది. ఇదే సమయంలో ప్రధాని మోదీ టూరిజం రంగంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించడం అందరి దృష్టిని ఆకర్షించింది.

# ప్రవేట్ పాఠశాల బస్సులు భద్రమేనా

- ఫిట్‌నెస్ చేసుకొని యాజమాన్యం
- తల్లిదండ్రుల్లో ఆందోళన
- రవాణాశాఖ అధికారులుదృష్టి సారించాలి

**టీ మీడియా, మే 20, వనపర్తి బ్యూరో:**

పాఠశాలలు మరో పది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ప్రైవేట్ పాఠశాలలో అడ్మిషన్లు జరుగుతున్న ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు ఆయా పాఠశాలల బస్సుల్లో పాఠశాల వెళుతున్నా తమ పిల్లలను తీసుకు వెళుతున్న ఆ బస్సులు కండిషన్‌పై తల్లిదండ్రుల్లో ఒకింత ఆందోళన ఉంది. బస్సుల్లో 25 నుంచి 40 వరకు సీటింగ్ సామర్థ్యం ఉండగా 40 నుంచి 60 మంది విద్యార్థులను ఎక్కించు కుంటున్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే పెద్ద మొత్తంలో ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది. వనపర్తి జిల్లాలో గతం సంవత్సరం ప్రమాదాలు జరిగాయి. చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూళ్లకు ఆటోలలోనూ పంపిస్తున్నారు. వాటిల్లో కూడా డ్రైవర్లు పరిమితికి మించి 10 నుంచి 15 మంది విద్యార్థులను తీసుకు వెళుతున్నారు. ఆటో ముందు భాగంలో, రెండు వైపులా పదుల సంఖ్యలో స్కూలు బ్యాగులను వేలాడదీసి తీసుకు వెళుతున్నారు. అయినా ఆర్టీఏ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు స్కూలు ఫీజుతో పాటు బస్సు ఫీజును కూడా భారీగా వసూలు చేస్తున్నాయి. డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగినందుకు ఆ మేరకు బస్సు ఫీజులను కూడా భారీగా పెచ్చారు. ఒక్కో విద్యార్థి నుంచి రూ. 8వేల నుంచి రూ. 10వేల వరకు చార్జీలను వసూలు చేస్తున్నాయి. అయితే చార్జీలకు తగినట్లుగా భద్రత కల్పించడంలో పాఠశాల యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్కూల్ బస్సు డ్రైవర్ల ఎంపికలో కూడా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. శిక్షణ పొంది, ఆరోగ్యంగా ఉన్న డ్రైవర్లకు ఎక్కువ వేతనం చెల్లించాలన్న కారణంగా 60 ఏళ్లు నిండిన వారిని డ్రైవర్లుగా ఎంపిక చేస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.



**కాలం చెల్లినవే ఎక్కువ**

కొన్ని విద్యాసంస్థలు కాలం చెల్లిన బస్సులకు పైపై మెరుగులు దిద్ది నడుపుతున్నాయి. 15 ఏళ్లు దాటినవే. అయినా వాటికి ఎక్స్‌టెన్షన్ తీసుకోని నడుపుతున్నాయి. చాలా పాఠశాలలు విద్యార్థుల రవాణాకు వాడుతున్న బస్సులను సెకండ్‌హాండ్‌లో తక్కువ ధరకు కొన్నవే. వీటిలో ఎక్కువ ఢిల్లీ నుంచి తీసుకు వచ్చినవే. ఢిల్లీలో 15 యేళ్లు దాటిన బస్సులను రోడ్ల మీద నడపడానికి అక్కడి ఆర్‌టీఏ అధికారులు అనుమతించరు. దీనితో వేలం వేసిన ఈ బస్సులను ఇక్కడి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కొనుగోలు చేసి తీసుకువస్తున్నట్టు సమాచారం. పాఠశాలలు ప్రారంభానికి నెల రోజుల ముందే బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోవాలి. అయినా ఇప్పటి వరకు చాలా విద్యాసంస్థల యాజమాన్యాలు బస్సులకు పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ చేయించు కోకుండా తాత్సారం చేస్తున్నారు.

**ఇవీ నిబంధనలు**

మోటారు వాహన చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్, పన్ను చెల్లింపు రశీదు, పొల్యూషన్, కంట్రోల్ సర్టిఫికెట్‌తో పాటు డ్రైవర్లకు లైసెన్సు తప్పనిసరిగా ఉండాలి. డ్రైవర్ ఫొటోను తప్పనిసరిగా బస్సులో ఏర్పాటు చేయాలి. అద్దాలకు గ్రిల్స్ అమర్చాలి. డ్రైవర్‌కు 60 ఏండ్లు మించరాదు. ప్రతీ బస్సులో విద్యార్థులకు అటెండర్ ఉండాలి. ప్రతీ నెల స్కూల్ ప్రిన్సిపాల్, పేరెంట్స్ కమిటీ తప్పనిసరిగా బస్సులను తనిఖీ చేయాలి. పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించరాదు, బస్సులకు తప్పనిసరిగా పసుపు రంగు వేయాలి. పాఠశాల పేరు, సెల్‌ఫోన్ నెంబర్, పూర్తి చిరునామా బస్సు ఎడమవైపు కనిపించేలా ఉండాలి, డ్రైవర్లు మూణ్ణెళ్లకోసారి బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలి. బస్సు కిటికీలకు మధ్య రెండు లోహపు కడ్డీలు అమర్చి ఉండాలి.

**ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోవాల్సిందే**

**బి. మానస**

**(జిల్లా రవాణా శాఖాధికారి)**

స్కూల్ బస్సు భద్రత విషయంలో రాజీపేడేది లేదు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల రవాణాకు ఉపయోగిస్తున్న బస్సుల ఫిట్‌నెస్ ను తనిఖీ చేస్తాం పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల రవాణాకు ఉపయోగించే బస్సులన్నింటినీ తప్పనిసరిగా ఫిట్‌నెస్ చేయించాలి. ఫిట్‌నెస్ లేకుండా రోడ్లపై తిరిగే వాటిని స్వాధీనం చేసుకుంటాం. ఫిట్‌నెస్ లేనట్లయితే వాటిని సీజ్ చేయడంతో పాటు జరిమానా విధిస్తాం అని తెలిపారు.

## మట్టి, ఇసుక మాఫియా అంతం కావాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక

**టీ మీడియా, మే 20, వనపర్తి బ్యూరో :**



పెద్దమందడి మండల కేంద్రంలో అఖిలపక్ష ఐక్యవేదిక మండల కమిటీ వేసిన తర్వాత పత్రికా సమావేశం ఏర్పాటు చేసి అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ అఖిలపక్ష ఐక్యవేదిక వారోత్సవాల్లో భాగంగా మండల కమిటీలు వేస్తూ ఈరోజు పెద్దమండలి మండలంలో కృష్ణ యాదవ్ ను అధ్యక్షునిగా ప్రకటించి ఆయనతో పాటు ప్రధాన కార్యదర్శిగా చెన్నకేశవులను, ఉపాధ్యక్షులుగా శ్రీశైలంను నియమించామని, రాబోవు రోజుల్లో పెద్దమందడి మండలంలో ప్రజల తరపున ఈ కమిటీ పోరాడుతుందని ప్రజా సమస్యలపై వినూత్నంగా పోరాడుతుందని, గ్రామ కమిటీలు కూడా మండల కమిటీ వేస్తుందని. అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తుందని ఈనెల 24న జరిగే మాజీ ఎమ్మెల్యే జయ రాములు గారి వర్ధంతిని అన్ని రాజకీయ పార్టీలు బీసీ సంఘాలు కుల సంఘాలు విధిగా పాల్గొని ఘనంగా నివాళులు అర్పించాలని సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు. వారోత్సవాల్లో భాగంగా అన్ని మండల కమిటీలు జూన్ 1 లోగా పూర్తి చేసుకుంటామని ఆ తర్వాతనే ప్రజా సదస్సు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు పెద్దమందడి మండల అధ్యక్షుడు నక్క కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, శ్రీశైలం, వెంకటేశ్వర్లు గౌనికాడి యాదయ్య, పుల్లయ్య, బొడ్డుపల్లి సతీష్, సంద రామస్వామి, కురుమూర్తి, శివకుమార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## గ్రామీణ విద్యార్థులలో పోటీ తత్వం పెరగాలి

**టీ మీడియా, మే 20, వనపర్తి బ్యూరో :**

గ్రామీణ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు అన్ని రంగాలలో పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ గని అన్నారు. మంగళవారం పెబ్బేరు మండలం యాపర్ల జడ్పీ హై స్కూల్ లో జరిగిన పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల బహుమతి ప్రధాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిఇఒ మాట్లాడుతూ నేడు ప్రభుత్వ%శీ% విద్యను అన్ని వర్గాల, అన్ని ప్రాంతాల వారికి చేరువ చేసిందని ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోని పోటీ పడుతూ పలితాలు సాధించాలని కోరారు. పాఠశాలకు భౌతిక వనరులు సమకూర్చడంలో యాపర్ల గ్రామస్తుల ఆర్థిక సహకారం జిల్లాకు స్ఫూర్తి వంతంగా నిలిచిందని పది లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ పాఠశాల స్థాయిలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన శివాని, శివలక్ష్మి అను విద్యార్థులకు గ్రామ ఎన్నారై సూదిరెడ్డి శ్రీహరి రెడ్డి ఒక్కొక్కరికి దాదాపు నలభై వేల రూపాయల విలువ చేసే రెండు గ్రాముల బంగారు నాణాలు అందజేయడం ప్రశంసనీయమని డిఇఒ అబ్దుల్ గని కొనియాడారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ పలుస శంకర్ గౌడ్ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను గూర్చి వివరించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్మించిన విద్యార్థుల చైతన్య కళా వేదికను డిఈఓ ప్రారంభించారు. ఈనాటి కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ సూర చంద్ర శేఖర్, ఎఎంఒ మహానంది, గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి స్వరాజ్యం బాబు రెడ్డి ఉపాధ్యాయులు మైనొద్దీన్ ఈశ్వర్ రెడ్డి వెంకటేశ్వర్లు విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## కరీంనగర్, వరంగల్, బేగంపేట రైల్వే స్టేషన్లు

### 22న వర్చువల్‌గా ప్రారంభించనున్న పీఎం మోదీ

**టిమీడియా, మే 20, హైదరాబాద్:**

కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ వాసులకు పండగ లాంటి వార్త. అమృత్? భారత్? స్టేషన్? పథకంలో భాగంగా హైదరాబాద్?లోని బేగంపేటతో సహా కరీంనగర్?, వరంగల్? రైల్వేస్టేషన్లను అత్యాధునికంగా తీర్చిదిద్దారు. ఈ రైల్వేస్టేషన్లను ప్రధాని మోదీ ఈనెల 22న వర్చువల్?గా ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆయా స్టేషన్లను రైల్వే అధికారులు సోమవారం సందర్శించారు. అక్కడ చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఆ తర్వాత బేగంపేట రైల్వేస్టేషన్?లో జరిగిన మీడియా సమావేశం దక్షిణ మధ్య రైల్వే ప్రజా సంబంధాల ముఖ్య అధికారి శ్రీధర్?మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, బేగంపేట రైల్వేస్టేషన్?ను రూ. 26.55 కోట్లు, కరీంనగర్? రైల్వే స్టేషన్?ను రూ. 25.85 కోట్లు, వరంగల్? రైల్వే స్టేషన్?ను రూ. 25.41 కోట్లతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. బేగంపేట స్టేషన్?ను విమానాశ్రయాన్ని తలపించేలా అన్ని ఆధునిక హంగులు, వసతులు కల్పించామని పేర్కొన్నారు. నేషనల్? గ్రీన్? ట్రైబ్యునల్? నిర్దేశాలకు అనుగుణంగా మురుగునీటి శుద్ధి ప్లాంట్లు వంటి వసతులు కల్పించామని చెప్పారు. ప్రధానమంత్రి మోదీ స్టేషన్?ను వర్చువల్?గా ప్రారంభించనున్న దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేశామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో డిజినల్? కమర్షియల్? మేనేజర్? విశాల్? తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్? రైల్వేస్టేషన్?లో చేపట్టిన అభివృద్ధి పనులను సికింద్రాబాద్? రైల్వే అసిస్టెంట్? కమర్షియల్? మేనేజర్? పి. శివప్రసాద్? పరిశీలించి మాట్లాడారు. రెండు లిఫ్ట్?లు, రెండు కొత్త ఫ్లాట్?ఫాంలు, రెండు ఎస్కలేటర్లు సిద్ధం చేశామన్నారు. అలాగే వరంగల్? రైల్వేస్టేషన్?లో సికింద్రాబాద్? డివిజనల్? సహాయ కమర్షియల్? మేనేజర్? ఐ. శ్రీరామ మూర్తి మాట్లాడుతూ, అంధులు ఎవరి సాయం లేకుండా రైలు లోపలికి ఎక్కేందుకు వీలుగా ప్రతి ప్లాట్?ఫాంపై టెక్స్టైల్? ఫ్లోరింగ్? ఏర్పాటు చేశామని వివరించారు.



## కూలిపోయే స్థితిలో అగ్నిప్రమాదం జరిగిన భవనం

- విచారణ చేపట్టిన క్లూస్‌టీమ్

**టిమీడియా, మే 20, హైదరాబాద్ :**

తీవ్ర విషాదం నింపిన గుల్జార్‌హౌజ్ ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగిన ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. అగ్ని ప్రమాద ఘటనపై క్లూస్ టీమ్ విచారణ పూర్తయింది. ఇంటి గోడలు బీటలు వారినట్లు గుర్తించింది. ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరుగురు ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఘటనకు గల కారణాలు అనంతరం వివిధ శాఖలు తీసుకున్న చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమగ్ర నివేదిక అందజేయాలని ఆదేశించింది. ఆరుగురు ఉన్నతాధికారులతో కమిటీ : ఈ కమిటీలో జీహెచ్?ఎంసీ కమిషనర్ ఆర్?వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, టీజీఎస్?పీడీసీఎల్? సీఎండీ ముషారఫ్‌లతో కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ నెల 18న జరిగిన అగ్నిప్రమాద ఘటనపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపాలని కమిటీని ప్రభుత్వం ఆదేశించింది.

**చర్యలు తీసుకుంటాం**

ప్రమాదానికి గల కారణాలు అనంతరం వివిధ శాఖలు తీసుకున్న చర్యలపై సీఎం రేవంత్ రెడ్డికి సమగ్ర నివేదిక అందజేయాలని పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటి అగ్నిప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన చర్యలనూ నివేదికలో పొందుపరచాలని సూచించింది. కమిటీ నివేదిక సమర్పించిన తర్వాత ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకుంటారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అగ్ని ప్రమాద ఘటనపై క్లూస్ టీమ్ అధికారుల విచారణ పూర్తయింది. ఇంటి లోపలికి వెళ్లి క్లూస్ టీమ్ ఘటనా స్థలాన్ని పరిశీలించింది. గోడలు బీటలు వారినట్లు అధికారులు గుర్తించారు. భవనం కూలిపోయే అవకాశం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భవనంలో 14 ఏసీలు ఉన్నట్లు అధికారుల విచారణలో వెల్లడైంది.




## సీఐపై సస్పెన్షన్ వేటు

- నగరంలో సంబరాలు

**టి మీడియా, మే 20,వరంగల్ :**

కమిషనరేట్ పరిధిలోని పరకాలలో పీఎస్‌లో గతంలో సిఐగా పనిచేసిన వెంకటరత్నం కొద్దిరోజుల క్రితం అక్కడి నుండి వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పీఎస్‌కు ట్రాన్స్‌ఫర్ అయ్యారు ఇక్కడ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. అయితే స్థానిక మంత్రి అనుచరుడి మెప్పుకోసం కొన్నాళ్లు వాళ్లకు అనుకూలంగా పని చేసిన ఇతను వాళ్ల ద్వారా ప్రశంసలు పొందాడు. ఆ తర్వాత కొన్ని విషయాల్లో వారిని తప్పుదారి పట్టించి తన వ్యక్తిగత కార్యక్రమాలతో పోలీస్ శాఖకు మచ్చ తెచ్చే విదంగా ప్రవర్తించారని అతనిపై విమర్శలు ఉన్నాయి. అయితే నగరంలో కొద్దిరోజుల క్రితం హత్యకు గురైన ఓ వైద్యుడి భార్యపట్ల ఇతను అసభ్యంగా ప్రవర్తించినట్లు పోలీస్ శాఖలో తీవ్ర చర్చ జరిగినట్టు సమాచారం. అయితే వైద్యుడి హత్యకేసులో అతని భార్యే ప్రధాన నిందితురాలిగా గుర్తించిన పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిందని ప్రియుడితో సహా ఆమెను జైలుకు పంపారు. ఈ క్రమంలో జైల్లో ఖైదీగా ఉన్న వైద్యుడి భార్యను విచారణ పేరుతో మూడురోజుల కస్టడీకి తీసుకున్న సీఐ.. పీఎస్ ఆవరణలోనే ఆమె పట్ల లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే కస్టడీ విచారణ తర్వాత ఆమెను జైలుకు తరలించే సమయంలో ఈ విషయం బయటికి రావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సున్ ప్రీత్ సింగ్ ఘటనపై విచారణ చేపట్టారు. విచారణలో లైంగిక వేధింపులు నిజమని తేలడంతో ఆ సీఐను సీపీ సస్పెండ్ చేశారు. అయితే ఇతనిపై ఇవే కాకుండా మరికొన్ని ఆరోపణలు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. కొన్ని విషయాల్లో మంత్రి అనుచరుడి మెప్పుకోసం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇస్టా రాజ్యంగా వ్యవహరించినట్టు తెలుస్తోంది. మంత్రి అనుచరుడు చెప్పిన వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ వీడియో కాల్ ద్వారా వారిని సంతృప్తి చెందేలా చేసేవారని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో సీఐపై వచ్చిన ఆరోపణలు నిర్ధారణ కావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సీఐ వెంకటరత్నంను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సీఐ సస్పెండ్ కావడంతో వరంగల్‌లోని ఆయన బాధితులు సంబరాలు జరుపుకుంటున్నారు.



## ఇటు ఓఆర్ఆర్, అటు ఆర్ఆర్ఆర్

- మధ్యలో లాజిస్టిక్ హబ్‌లు
- ప్రతిపాదించే యోచనలో హెచ్‌ఎండీఏ

**టిమీడియా, మే 20, హైదరాబాద్:**

నగరం చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు, భవిష్యత్తులో నిర్మించే ప్రాంతీయ వలయ రహదారి(ఆర్?ఆర్?ఆర్?) మధ్యలో లాజిస్టిక్ హబ్‌ల నిర్మాణానికి మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్‌ఎండీఏ) యోచిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిసింది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని మహానగరం చుట్టూ ప్రజారవాణా సౌకర్యాలు పెంచడమే కాకుండా, లాజిస్టిక్ హబ్‌లు ఎంతో ఉపయోగ పడనున్నాయి.

**రేడియల్ రోడ్లు**

హైదరాబాద్? మెట్రో పాలిటన్ డెవలప్?మెంట్ అథారిటీ తాజాగా రూపొందిస్తున్న మాస్టర్‌ప్లాన్‌లో లాజిస్టిక్? హబ్?ల నిర్మాణానికి వీటికి పెద్దపీట వేయనుంది. ఔటర్ రింగ్ రోడ్డు, ఆర్‌ఆర్‌ఆర్‌ల మధ్య అనుసంధానికి రేడియల్ రోడ్లు, గ్రిడ్ రోడ్లు లాంటివి అందుబాటులోకి రానున్నాయి. ఈ రెండు రహదారుల మధ్యలో ప్రజా రవాణాతో పాటు లాజిస్టిక్ హబ్‌లు వస్తే భవిష్యత్తులో సరుకు రవాణా మరింత సులువుగా సౌకర్యవంతంగా మారుతుంది.

**ట్రాఫిక్ ఒత్తిడిని**

ఔటర్ రింగ్? రోడ్డు పరిధిలో మంగల్‌పల్లి, బాటసింగారంలో లాజిస్టిక్ హబ్‌లను ఇప్పటికే పీపీపీ పద్ధతిలో నిర్మించారు. ఇవి విజయవంతంగా నడుస్తుండటంతో మరికొన్ని చోట్ల నిర్మించాలని హెచ్‌ఎండీఏ అధికారులు గతంలోనే నిర్ణయించారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో భారీ ఎత్తున వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకోనున్నాయి. పలు జాతీయ, రాష్ట్ర రహదారులతో ఔటర్ రింగ్? రోడ్డుకు అనుసంధానం ఉంది. ఈ క్రమంలో హైదరాబాద్? నగరంపై విపరీతమైన ట్రాఫిక్ ఒత్తిడి పడుతోంది. ఈ నేపథ్యంలో లాజిస్టిక్ హబ్‌లు చాలా అవసరమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కో లాజిస్టిక్ హబ్? వంద ఎకరాల్లో : ఒక్కో లాజిస్టిక్? హబ్‌ను 100 ఎకరాల్లో నిర్మించనున్నారు. అన్నిరకాల వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు ఇవి ముఖ్య కేంద్రంగా ఉంటాయి. ఇతర నగరాల నుంచి వచ్చే పెద్ద పెద్ద ట్రక్కులు, లారీలు నగరం లోపలకు రాకుండా శివార్లలోని లాజిస్టిక్ హబ్‌లు, ట్రక్కు పార్కుల్లోనే లోడింగ్, అన్‌లోడింగ్ చేసుకుంటారు. అక్కడి నుంచి చిన్న చిన్న వాహనాల్లో నగరంలోకి చేరవేస్తారు

**అన్ని సదుపాయాలు**

ట్రక్కు పార్కుల్లో కోల్డ్ స్టోరేజీ, ప్యాకింగ్, రెస్టారెంట్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, విశ్రాంతి గదులు, పెట్రోల్‌బంకులు, మరమ్మతులకు గ్యారేజీలు ఉంటాయి. ఈ సేవలను వినియోగించుకుంటే ఆయా సంస్థలే ఛార్జీలను చెల్లిస్తాయి. తద్వారా మహానగరాభివృద్ధి సంస్థకు ఆదాయం సమకూరుతుంది.



## ప్రజావాణి చొరవతో కారుణ్య నియామకం

- చిన్నారెడ్డి, దివ్యతో దేవి భేటీ

**టీ మీడియా, మే 20, వనపర్తి బ్యూరో :**

సీఎం ప్రజావాణి ఇన్చార్జి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , స్టేట్ నోడల్ అధికారి దివ్య చొరవతో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశాలతో వేములపతి దేవికి రెవెన్యూ శాఖలో కారుణ్య నియామకం ఉత్తర్వులు అందాయి. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో జరిగిన సీఎం ప్రజావాణికి వచ్చిన దేవి తన ఉద్యోగ నియామక ఉత్తర్వులను చిన్నారెడ్డికి, దివ్య కి చూపించి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ లోని మహంకాళి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బి. రవికుమార్ విధి నిర్వహణలో 2018 నవంబర్ 17న మృతి చెందారు. అయితే మృతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా గిద్దలూరు వాసి కావడంతో ఆరేళ్లుగా ఆంధ్ర – తెలంగాణ ప్రభుత్వాల మధ్య కారుణ్య నియామక అంశం తేలకుండా పోయింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీఎం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారభించడంతో సమస్యను వివరిస్తూ కొన్ని నెలల క్రితం మృతుడు భార్య దేవి పిటిషన్ ను ఇచ్చారు. ఈ విషయం అధికారుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్ళింది. హైదరాబాద్ పోలీస్ శాఖలో ఉద్యోగి కావడంతో తెలంగాణ రాష్ట్రంలోనే మృతుడి భార్య దేవికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో హైదరాబాద్ కలెక్టర్ ఏ2/165, తేదీ మే 5న ద్వారా నాంపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో చేరిన తర్వాత మంగళవారం ప్రజావాణికి వచ్చి చిన్నారెడ్డికి, దివ్యకి లబ్ధిదారు దేవి తన నియామక ఉత్తర్వులు చూపించారు. కారుణ్య నియామకం ద్వారా రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన ప్రజావాణి బృందానికి వేములపతి దేవి కృతజ్ఞతలు తెలిపారు.

## నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలోరక్తదానం

**టీ మీడియా, మే 20, వనపర్తి బ్యూరో :**



పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన కృష్ణవేణి అనే యువతి డెలివరీ కోసం వనపర్తి లోని ప్రభుత్వ ఎంసిహెచ్ హాస్పిటల్లో అడ్మిట్ కావడం జరిగింది. ఆమెకు డెలివరీ కోసం అరుదుగా దొరికే ఏబి నెగిటివ్ రక్తం కావాలని డాక్టర్లు చెప్పడంతో కుటుంబ సభ్యులు దేవరకద్ర కిషోర్ కి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి దేవరకద్ర నుంచి వనపర్తి వచ్చి ఏబి నెగిటివ్ రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ యాదవ్ రవి పాల్గొన్నారు.



## పూరి సురేష్ శెట్టికి పరామర్శ

- ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి

**టీ మీడియా, మే 20, వనపర్తి బ్యూరో :**

కర్నూలు పట్టణంలోని జెరూష కిడ్నీ హాస్పిటల్ లో పూరి సురేష్ శెట్టి కి సర్జరీ జరిగినది. సర్జరీ మంచిగా జరిగినందుకు డాక్టర్ అంద్రుస్ జేసుదాసు కి అభినందనలు తెలియజేశారు. డిశ్చార్జ్ అయ్యి వనపర్తికి వచ్చిన సందర్భంగా మంగళవారం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా అభినందిస్తూ కొద్ది రోజుల వరకు మీరు విశ్రాంతిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ-ఖమ్మం గ్రీన్‌ఫీల్డ్ హైవే

- 85.63 ఎకరాల కోసం అధికారుల కసరత్తు
- ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 30 కి.మీ పొడవులో హైవే పనులు



**టీ మీడియా, మే 20,విజయవాడ :**

విజయవాడ – ఖమ్మం గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు ఆరంభించారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 30 కి.మీ పొడవులో హైవే పనులు జరగనున్నాయి. దీనికోసం మొత్తం 329.30 ఎకరాల భూసేకరణ చేపట్టాలనేది ప్రతిపాదన. ఇప్పటికే 243.67 ఎకరాలు అధికారులు సేకరించారు. మరో 85.63 ఎకరాలు సేకరించాల్సి ఉంది. దీనిలో ప్రభుత్వ, అసైన్డ్ భూములు అధికంగా ఉండడంతో వాటి సేకరణ ప్రక్రియను పూర్తి చేసి మిగిలిన ప్రైవేటు పట్టా భూములపై దృష్టి సారిస్తామని అధికారులు చెప్తున్నారు.ఖమ్మం – విజయవాడ మధ్య గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు 3 ప్యాకేజీల్లో చేపడుతుండగా ఇప్పటికే 2 ప్రారంభమయ్యాయి. ఖమ్మం నుంచి ఎన్టీఆర్ జిల్లా మీదుగా 3వ ప్యాకేజీ పనులు ఆరంభించాల్సి ఉంది. దీని కోసం మిగిలిన భూసేకరణ త్వరగా పూర్తి చేస్తే పనులు ప్రారంభమవుతాయి. ఇప్పటికే పనులను మేఘా సంస్థ దక్కించుకుంది. ఖమ్మం జిల్లాలోని రెమిడిచర్ల నుంచి మొదలయ్యే ప్యాకేజ్ 03 గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు గంపలగూడెం మండలంలోని తునికిపాడు నుంచి ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశిస్తాయి. ఇక్కడి నుంచి ప్రస్తుతం భూసేకరణ జరుగుతోంది.

**273.73ఎకరాల ప్రైవేటు భూములు**

మొత్తం 329.30 ఎకరాల భూములు 30 కి.మీ రహదారి కోసం అవసరం. వీటిలో 273.73 ఎకరాలు ప్రైవేటు పట్టా భూములు ఉన్నాయి. వీటిలో ఇప్పటికే 243.67 ఎకరాలను అధికారులు సేకరించారు. ప్రస్తుతం మరో 30.6 ఎకరాలు మాత్రమే సేకరించాల్సి ఉంది. ఇవికాకుండా ప్రభుత్వ భూములు 32.74 ఎకరాలు, అసైన్డ్ భూములు 22.83 ఎకరాలు సేకరించాలి. మొత్తం 85.63 ఎకరాల భూసేకరణ పూర్తి అయితే ఈ హైవే పనులకు మార్గం సులువు అవుతుంది.ఎన్టీఆర్ జిల్లాలోని గంపలగూడెం, జి. కొండూరు, విజయవాడ గ్రామీణ మండలాల్లో కలిపి 9,86,125 చ.మీ. భూసేకరణ చేస్తున్నారు. దీనిలో గంపలగూడెంలోని తునికపాడులో 36,704.98చ.మీ. సేకరిస్తున్నారు. ఆ తర్వాత జీ కొండూరు పరిధిలోని సున్నంపాడు, దుగ్గిరాలపాడు, గడ్డమనుగు, మునగపాడు, కొండూరు, పేత్రంపాడు, గంగినేనిపాలెం, తెలదేవరపాడు, చెరువుమాధవరం, పినపాక, కవులూరు మీదుగా విజయవాడ రూరల్ మండలంలోకి ఈ హైవే ప్రవేశిస్తుంది. ఈ గ్రామాలన్నింటిలోనూ భూసేకరణ జరుగుతోంది. విజయవాడ సమీపంలోని రాయనపాడు, పైడూరుపాడు మీదుగా వచ్చి జక్కంపూడి వద్ద వెస్ట్ బైపాస్‌కు ఈ రోడ్డును కలుపుతారు. ఈ 3 ప్రాంతాల్లోనూ భూసేకరణ చేపడుతున్నారు.

**ఇప్పటికే జాప్యం**

విజయవాడ – నాగపూర్ ఎకనమిక్ కారిడార్‌లో భాగంగా ఖమ్మం నుంచి చేపడుతున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు పూర్తయితే ఈ ప్రాంతం అభివృద్ధికి మరింత దోహదపడుతుంది. ఖమ్మం – విజయవాడ మధ్య ప్యాకేజీ 01లో వీ వెంకటాయపాలెం నుంచి బ్రాహ్మణపల్లె వరకు 25 కి.మీ, ప్యాకేజీ 02లో బ్రాహ్మణచర్ల నుంచి రెమిడిచర్ల వరకూ 28 కి.మీ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశించాక రెమిడిచర్ల నుంచి జక్కంపూడి వరకూ చేపట్టాల్సిన ప్యాకేజ్ 03 పనులే చాలా జాప్యం జరిగాయి. భూసేకరణ ఆలస్యంగా జరగడంతో పనులు ప్రారంభం కాలేదు. మిగిలిన భూసేకరణను త్వరగా పూర్తి చేయలంటూ కలెక్టర్ లక్ష్మీశ తాజాగా అధికారులను ఆదేశించారు.



## జనుము,జీలుగు విత్తనాల పంపిణి

**టీ మీడియా మే 19,ఎండపల్లి:**

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం మార్కెట్ కమిటి చైర్మెన్ జి గోపిక ఆధ్వర్యంలో జనము,జీలుగుల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గోపిక మాట్లాడుతూ మండల రైతులు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఒ మహేష్,ఏఈఓ మౌనిక, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, నాగరాజు,మండల నాయకులు,రైతులు పాల్గొన్నారు.




## భారీ నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు

**టిమీడియా, మే 20, ముంబై :**

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిసింది. మార్కెట్లు లాభాల్లో మొదలైనా.. ఆ తర్వాత మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. చివరకు నష్టాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,116.17 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఈ క్రమంలోనే 30 షేర్ల బీఎస్ఇ సెన్సెక్స్ 82,250.42 పాయింట్ల గరిష్టానికి చేరింది. ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు పతనమయ్యాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 81,153.70 పాయింట్ల కనిష్టాన్ని తాకింది. చివరకు 867.91పాయింట్లు పతనమై.. 81,191.51 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 261.55 పాయింట్లు తగ్గి 24,683.90 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 21 పైసలు తగ్గి 85.63 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 1,398 షేర్లు లాభపడగా.. మరో 2,415 షేర్లు పతనమయ్యాయి .మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ 1.60శాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ ఆటో, క్యాపిటల్ గూడ్స్, ఎఫ్ఎంసీజీ, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, రియాలిటీ, ఐటీ, హెల్త్‌కేర్, పవర్, కన్యూమర్ డ్యూరబుల్ రంగాల సూచీలు అన్నీ నష్టపోయాయి. అత్యధికంగా ఆటో షేర్లు 2శాతానికిపైగా పతనమ్యాయి. నిఫ్టీలో నిఫ్టీ, ఓఎన్‌జీసీ, టాటాస్టీల్, హిందాల్కో, రెడ్డీస్ ల్యాబ్, ఇన్ఫోసిస్, భారత్ ఎలక్ట్రికల్ లాభపడ్డాయి. ఎక్స్‌టర్నల్, హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, శ్రీరామ్ ఫైనాన్స్, మారుతి సుజుకీ, ఐచర్ మోటార్స్, సిప్లా, మహీంద్రా అండ్ మహీంద్రా, నెస్లే నష్టాల్లో ముగిశాయి.



## పచ్చదనం పెంచేందుకు రూ.4 కోట్లు

- తిరుమలలో యాంటీ డ్రోన్ టెక్నాలజీ
- టీటీడీ కీలక నిర్ణయాలు

**టీ మీడియా, మే 20,తిరుమల :**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశమైన ధర్మకర్తల మండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈవో శ్యామలరావు ఈ సమావేశం అనంతరం ధర్మకర్తల మండలి నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో ఉన్న పచ్చదనాన్ని అటవీశాఖ ద్వారా 68.14 శాతం నుంచి 80శాతానికి పెంచేందుకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. అటవీ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు టీటీడీ రూ.4 కోట్లు ఇచ్చేందుకు పాలకమండలి ఆమోదం తెలిపిందన్నారు.

**ధర్మకర్తల మండలి నిర్ణయాలు**

తిరుమల తిరుపతి దేవస్థాన ఉప ఆలయాల సమగ్ర అభివృద్ధికి కమిటీ ఏర్పాటు.తిరుమలలో 42 వీఐపీ అతిథి గృహాల ఆధ్యాత్మిక పేర్లు మార్చారు. రెండు అతిథి గృహాల పేర్లు మార్చలేదు వాటికి టీటీడీనే పేర్లు మార్చనుంది.ఆకాశగంగ, పాపవినాశం, కాలికనడక మార్గాల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు కమిటీ ఏర్పాటు చేశారు.స్విమ్స్ ఆసుపత్రిలో 597 పోస్టుల భర్తీకి ఆమోదం చేశారు.ఒంటిమిట్ట ఆలయంలో నిత్య అన్నదానం చేయాలని నిర్ణయించారు.తిరుమలలో యాంటీ డ్రోన్ టెక్నాలజీ వాడుకోవాలని నిర్ణయించారు.తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వెంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట ఆలయాల అభివృద్ధి కోసం సమగ్ర బృహత్ ప్రణాళిక తయారీకి ప్రతిపాదనలు స్వీకరించాలని నిర్ణయం తీసుకున్నారు.తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్ల లైసెన్స్ ఫీజు నిర్ణయానికి ఆమోదం. భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పేరొందిన సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించారు.టీటీడీలో పనిచేస్తున్న అన్యమతస్తులను బదిలీ చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, స్వచ్ఛంద పదవీ విరమణకు చర్యలు తీసుకునేందుకు ఆమోదం.తుళ్లూరు మండలం అనంతవరంలోని టీటీడీ ఆలయం అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించేందుకు ఆమోదం తెలిప్షారు.శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన డీడీ నెక్ట్స్ లెవెల్ చిత్ర బృందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన డీడీ నెక్ట్స్ లెవల్ చిత్రబృందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం.

## ప్రజల అభీష్టం మేరకు ముంబైకు లహరి సర్వీసు

- ప్రారంభించిన మంత్రి , ప్రభుత్వ విప్..

**టిమీడియా, మే 20, వేములవాడ :**

ప్రజల అభీష్టం మేరకు ముంబై కు లహరి స్లీపర్ బస్సు సర్వీసు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం వేములవాడ చెరువు కట్ట గుడి ప్రాంగణం వద్ద వేములవాడ నుంచి ముంబై వరకు వెళ్లే రెండు ఏసీ బస్సులను రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ,ఎస్పి మహేష్ బి.గీతే,లతో కలిసి పూజ చేసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల అభీష్టం మేరకు మే 20 నుంచి వేములవాడ నుండి ముంబై వెళ్ళేందుకు ఏసీ స్లిపర్ బస్సు లహరి సర్వీసులను ప్రారంభిస్తున్నామని అన్నారు. 2 లహరి సర్వీస్ ఏసీ బస్సులను ముంబై సర్వీస్ నిమిత్తం కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు.ప్రతి రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు వేములవాడ నుండి బయలు దేరి తెల్లారి ఉదయం 4.45 గంటలకు ముంబై కు చేరుకుంటుందని, అదే రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు ముంబై నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు వేములవాడ చేరుకుంటుందని తెలిపారు. ప్రతిరోజు ముంబై నగరానికి అప్ అండ్ డౌన్ సర్వీస్ నడుస్తుందని అన్నారు.లహరి బస్సు సర్వీస్ లో 22 సీట్స్, 20 స్లిపర్ బెర్త్ లు ఉన్నాయని, ప్రతి సీటుకు చార్జింగ్ పాయింట్, ఏసి అడ్జెస్ట్ మెంట్ సౌకర్యం ఉందని, వైఫై సౌకర్యం బస్సులో కల్పించామని, సిసి



కేమేరాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. వేములవాడ నుంచి ముంబైకు పెద్దలకు స్లీపర్ బెర్త్ కు 2 వేల రూపాయలు, సీటు 1500 రూపాయలకు, పిల్లలకు బెర్త్ 1600, సీట్ 1230 రూపాయలకు టికెట్ ఉంటుందని , పట్టణ వాసులు ఈ సర్వీసు ను వినియోగించుకోవాలని మంత్రి కోరారు. ముంబై లో ఉన్న తెలంగాణ బిడ్డల ప్రయాణంకి ఇబ్బంది కలగవద్దని అక్కడి ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు బస్సు ప్రారంభం చేసుకున్నామనీ,ఈ బస్సు నిర్ణయాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారనీ రాబోయే కాలంలో జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ కి ప్రతి పుణ్యక్షేత్రం నుండి బస్సులు వేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయనీ మంత్రి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం లో మహిళలకు మహా లక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం తో పాటు ఈపథకం విజయవంతం కావడానికి కష్టపడుతున్న ఆర్టీసీ డ్రైవర్ లు ,కండక్టర్ కు ,సిబ్బంది సంక్షేమానికి కట్టుబడుతూనే సంస్థ అభివృద్ధి దిశగా పని చేస్తున్నామని,ఆర్టీసీ లో కొత్త నియామకాలు ,కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.అంతకుముందు మంత్రి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో రాజన్న స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బస్సు ప్రారంభించిన అనంతరం ఆలయ ప్రాంగణం నుండి వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ వరకు అదే బస్సులో ప్రయాణించీ ముంబై వెళ్ళే ప్రయాణికులకు, పట్టణ ప్రజలకు స్థానిక ప్రజలకు ముంబై లో ఉన్న తెలుగు వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఏఎంసీ చైర్మన్ రాజు, ప్రజా ప్రతినిధులు , ఆర్టీసీ రీజనల్ మేనేజర్లు డిపో మేనేజర్లు,ప్రజలు, ప్రయాణికులు సంబంధిత అధికారులు, తో పాటు తదితరులు ఉన్నారు.

## దేశానికి ద్రోహులు..

- ఇంట్లో మాత్రం శుద్ధపూసలు..
- వెలుగులోకి సంచలనాలు..!




**టిమీడియా, మే 20, ఢిల్లీ బ్యూరో:**ఒకడేమో దేశంపై కుట్ర చేశాడు. మానవ బాంబులను ఉపయోగించి వీలైనంత మందిని హతమార్చేందుకు ప్లాన్ చేశాడు. మరొకడు యాంటీ ఇండియా గ్రూపులో చేరి దేశంపై సైబర్ వార్‌కు దిగాడు. మరో కిలాడీ లేడీ.. యూట్యూబర్ ముసుగులో దేశ రహస్యాలను శత్రు దేశానికి అమ్మేసింది. ఇలాంటి 17 మంది దేశద్రోహులను గుర్తించిన పోలీసులు.. మిగిలిన వారి జాడ వెలికితీసే పనిలో పడ్డారు. అయితే కరుడు గట్టిన ఈ ద్రేశద్రోహులను.. శుద్ధపూసలని చెబుతున్నారు వారి కుటుంబ సభ్యులు.హైదరాబాద్‌లో పేలుళ్లకు కుట్ర చేసిన కేసులో సిరాజ్, సమీర్ అనే యువకులను అరెస్ట్ చేసిన ఎన్ఐఏ అధికారులు వారినుంచి ఉగ్ర సమాచారం రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పేలుళ్ల కుట్రపై దర్యాప్తు కొనసాగుతున్న కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఐసిస్ భావజాలానికి ఆకర్షితులై పేలుళ్లకు సిద్ధపడ్డారు సిరాజ్, సమీర్. తన ఉనికిని చాటుకునేలా జనసాంద్రత ఎక్కువగా ఉన్నచోట భారీ పేలుళ్లకు కుట్ర చేశారు. దీనికి సంబంధించిన ఆధారాలను కూడా సేకరిస్తున్నారు ఎన్ఐఏ అధికారులు. అయితే ఇంత జరుగుతున్నా కూడా తన తమ్ముడు అమాయకుడని చెబుతోంది సమీర్ సోదరి ఆలియా. అతడికి లిఫ్ట్‌ను రిఫేర్ చేయడంతో తప్ప మరో విషయం తెలియదని వాపోతోంది.మరోవైపు వీడియోల మాటున విదేశీ గూఢచర్యం చేస్తూ పట్టుబడింది జ్యోతి మల్హోత్రా అనే యూట్యూబర్. పాక్ ఏజెంట్లతో డీల్స్ కుదుర్చుకుని దేశ రహస్యాలను అమ్మేసింది. ఈమె కేసును విచారించే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పెహల్గామ్ ఘటన వెనుక కూడా ఈమె హస్తం ఉందన్న అనుమానాలు బయటపడుతున్నాయి. మిలియన్ల కొద్దీ వ్యూస్‌తో సబ్ స్క్రైబర్స్‌నే కాదు పుట్టిన నేలనూ, కన్నవారినీ అడ్డంగా, నిలువునా మోసం చేసింది ఈ దేశద్రోహి. అయితే ఇంత చేసినా తన కుమార్తెపై ఇసుమంతైనా అనుమానం రాలేదంటున్నాడు ఆమె తండ్రి హరీష్. ఆమె ఢిల్లీ వెళ్లి వస్తున్నట్టు తనకు తెలుసు తప్ప.. పాకిస్తాన్‌కు వెళ్లిన విషయమే తనకు తెలియదంటున్నాడు.జ్యోతి, సమీర్, సిరాజ్‌లే కాదు నిత్యం మనతోనూ ఉండి మనపైనే కుట్రలు చేస్తున్నారు అనేక మంది దేశద్రోహులు. మన మధ్యనే మన చుట్టూ ఉంటూ.. నిశ్శబ్దంగా ఎవరి పనుల్లో వాళ్ళు ఉంటున్నారు. అయితే అదను చూసి దేశంపై దాడికి దిగుతున్నారు. ఇదే క్రమంలో సైబర్ టెర్రరిస్ట్‌గా మారిన జాసిమ్ అన్సారీ అనే వ్యక్తిని గుజరాజ్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో యాంటీ ఇండియా గ్రూపులో చేరి ప్రభుత్వ వెబ్‌సైట్లపై సైబర్ దాడులు చేశాడు ఈ దేశద్రోహి. ప్రస్తుతం ఇలాంటి ద్రోహుల జాడ కనిపెట్టే పనిలో పడ్డాయి భద్రతా దళాలు. శత్రుదేశంతో చేతులు కలిపి దేశంలో కుట్రలు చేస్తున్న ఇలాంటివారిని వలవేసి పట్టుకుంటున్నారు.

## 11 ఏళ్లలో 151 విదేశీ పర్యటనలు

### ప్రధాని మోదీ పై ఖర్గే విమర్శలు

**టీ మీడియా, మే 20,ఢిల్లీ బ్యూరో:**



మోదీ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ అధ్యక్షుడు విమర్శలు– ప్రశ్నలు సంధించిన మల్లికార్జున్ ఖర్గే : భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. ఆయన తరచుగా చేస్తున్న అంతర్జాతీయ పర్యటనలపై మంగళవారం ప్రశ్నించారు. గత 11 ఏళ్లలో 72 దేశాల్లో మోదీ 151 విదేశీ పర్యటనలు చేసినప్పటికీ, ప్రపంచ వేదికపై భారత్ ఒంటరిగా ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపించారు. ప్రధాని పర్యటనలు దేశానికి అర్థవంతమైన ఫలితాలను ఇచ్చాయా అని ప్రశ్నించారు. దౌత్య విజయాల కంటే ఫోటో అవకాశాలపైనే మోదీ ఎక్కువగా దృష్టి సారించారని ఆరోపణలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు.గత 11 సంవత్సరాలుగా ప్రధాని మోదీ తరచుగా విదేశీ పర్యటనలు చేస్తున్నారు. కానీ మన భారతదేశం ఇప్పుడు ఒంటరిగా ఉంది! గత 11 సంవత్సరాల్లో ప్రధాన మంత్రి మోదీ 151 విదేశీ పర్యటనలు చేసి 72 దేశాలను సందర్శించారు. వీటిలో ఆయన 10 సార్లు అమెరికాను సందర్శించారు. అయినప్పటికీ మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం వల్ల మన దేశం ఒంటరిగా నిలుస్తుంది. విదేశాలను సందర్శించి ఫోటోలకు పోజులివ్వడమే ప్రధాన మంత్రి పనినా?" అని ఖర్గే ఆరోపణలు చేస్తూ ప్రశ్నించారు.దాయాది దేశం పాకిస్థాన్?కు అంతర్జాతీయ ద్రవ్యనిధి 1.4 బిలియన్ డాలర్లు రుణం ఇవ్వడం, ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు సమయంలో అకస్మాత్తుగా కాల్పుల విరమణ ప్రకటించడం వంటి విషయాలను ప్రస్తావించారు మల్లికార్జున ఖర్గే. “పాక్?కు ఐఎంఎఫ్ 1.4 బిలియన్ డాలర్ల రుణం అందించడం ద్వారా మద్దతు ఇచ్చింది. మన సైన్యం ఉగ్రవాదులపై కార్యకలాపాలు నిర్వహిస్తున్నప్పుడు అకస్మాత్తుగా కాల్పుల విరమణ ప్రకటన వచ్చింది” అని ఆయన తన పోస్ట్?లో పేర్కొన్నారు.భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం వహించారన్న వాదనలను మోదీ ప్రస్తావించలేదని విమర్శించారు. అది భారత విదేశాంగ విధానంలో స్పష్టత, పారదర్శకత లోపాన్ని సూచిస్తుందని వ్యాఖ్యానించారు. “భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణకు నేను మధ్యవర్తిత్వం వహించాను అని అమెరికా అధ్యక్షుడు ప్రకటించి మన దేశాన్ని దాదాపు 7 సార్లు అవమానించారు. ఉగ్రవాదులపై కఠిన చర్య తీసుకోవడంలో మొత్తం దేశం ఐక్యంగా ఉంది. కానీ ఇప్పటివరకు ట్రంప్ ప్రకటనల గురించి దేశ ప్రజలకు స్పష్టత ఇవ్వకుండా మోదీ జీ ఈ సమస్యను కప్పిపుచ్చడానికి ప్రయత్నిస్తున్నారు” అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరోపించారు.

## మొబైల్ నెట్‌వర్క్ కట్..

- మూగబోయిన ఫోన్లు..
- నిలిచిపోయిన అత్యవసర సేవలు!

**టిమీడియా, మే 20, ఢిల్లీ బ్యూరో:-**స్పెయిన్‌లో మరోసారి గందరగోళ వాతావరణం నెలకొంది. ఈసారి మొబైల్ నెట్‌వర్క్, అత్యవసర సేవలు ఒకేసారి పనిచేయకుండాపోయాయి. అకస్మాత్తుగా, దేశవ్యాప్తంగా కోట్లాది మంది మొబైల్ ఫోన్లు పూర్తిగా నిరుపయోగంగా మారాయి. ఉదయం 5 గంటల నుండి, స్పెయిన్ దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రధాన మొబైల్ కంపెనీల నెట్‌వర్క్‌లు పనిచేయడం మానేశాయి. ఇంటర్నెట్, కాల్స్ మాత్రమే కాదు, అత్యవసర హెల్ప్‌లైన్ 112 కూడా నిలిచిపోయింది. ఇది సాధారణ ప్రజలలో భయాందోళనలకు గురి చేసింది.స్పెయిన్‌లోని ప్రధాన టెలికాం కంపెనీలైన మోవిస్టార్, ఆరెంజ్, వొడాఫోన్, డిజిమొబిల్, టెలిఫోనికా, %ఉ%2 సేవలు ఒకేసారి ఆగిపోయాయి. మాడ్రిడ్, బార్సిలోనా, మలగా, సెవిల్లా, ముర్సియా, బిల్బావో, వాలెన్సియా వంటి ప్రధాన నగరాల్లో ఈ కంపెనీల సేవల అంతరాయ ప్రభావం స్పష్టంగా కనిపించింది. ఈ నగరాలు స్థానిక ప్రజలకు మాత్రమే కాకుండా పర్యాటకంగా ప్రాచుర్యం పొందిన ప్రాంతాలు కావడంతో తీవ్ర ప్రభావం చూపింది. ఈ కారణంగా, ఈ సమస్య ప్రభావం దేశవ్యాప్తంగా విస్తృతంగా ఉంది.ఈ సాంకేతిక లోపం గురించి అత్యంత ప్రమాదకరమైన విషయం ఏమిటంటే, అత్యవసర సేవల కోసం ఫోన్ చేస్తున్న వ్యక్తుల గొంతులు మూగబోయాయి. అనేక కాల్స్ సమయంలో, కాలర్ వాయిస్ పూర్తిగా అదృశ్యమవుతోందని ఆపరేటర్లకు ఫిర్యాదులు వచ్చాయి. అటువంటి పరిస్థితిలో, ఆపరేటర్లు స్వయంగా తిరిగి కాల్ చేయాలి. ఇంతలో, వాలెన్సియన్ కమ్యూనిటీలోని 112 కాల్ సెంటర్ ఈ లోపాన్ని మొదట పేర్కొంది. ఆ తర్వాత అది దేశవ్యాప్తంగా వ్యాపించింది.కాల్స్ సమస్యాత్మకంగా ఉన్నాయని భద్రతా విభాగం అంగీకరించింది. కానీ విస్తృతమైన అంతరాయానికి అసలు కారణం ఇంకా వెల్లడి కాలేదు. ప్రస్తుతం, సేవా పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయి. అరగాన్ ప్రాంతంలో 112 సేవలు పాక్షికంగా పునరుద్ధరించారు. కానీ దేశంలోని మిగిలిన ప్రాంతాలు సంక్షోభంలో ఉన్నాయి. జనరలిటాట్ వాలెన్సియానా ఈ సమస్య వాలెన్షియన్ కమ్యూనిటీ అత్యవసర సేవలకు నేరుగా సంబంధం లేదని చెబుతోంది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న సాంకేతిక సంక్షోభం అని స్పష్టం చేస్తోంది.కొన్ని వారాల క్రితం స్పెయిన్ జాతీయ స్థాయిలో పెద్ద విద్యుత్ కోతను ఎదుర్కొంది. ఇప్పుడు మరోసారి ఇంత పెద్ద సాంకేతిక వైఫల్యం ప్రభుత్వం, పౌరుల ఆందోళనను పెంచింది.




ఈసారి సంక్షోభం మరింత తీవ్రంగా ఉంది. ఎందుకంటే ఈసారి అత్యవసర సేవలు కూడా నిలిచిపోయాయి. ఈ సేవను త్వరగా పునరుద్ధరించకపోతే, అది సాధారణ జీవితాన్ని ప్రభావితం చేయడమే కాకుండా దేశ భద్రత, విపత్తు నిర్వహణ సామర్థ్యాలపై అనుమానం వ్యక్తమవుతోంది. స్పెయిన్‌లో మరోసారి సాంకేతిక సంక్షోభం తలెత్తింది. దేశవ్యాప్తంగా మొబైల్ నెట్‌వర్క్‌లు, అత్యవసర సేవలు అకస్మాత్తుగా కుప్పకూలిపోయాయి. ఇది కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చేసింది. ప్రధాన నగరాల్లో కాలింగ్, 112 హెల్ప్‌లైన్ కూడా మూగబోయింది. ఈ సమస్యకు కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఇటీవల విద్యుత్ సరఫరా నిలిచిపోయిన స్పెయిన్‌లో ఈ సంక్షోభం ఆందోళన కలిగించే విషయంగా మారింది.